## 14న అమరావతిలో శ్రీనివాస కల్యాణం : ఇఒ

- హాజరు కానున్న సిఎం చంద్రబాబు

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ**

రాష్ట్ర రాజధాని అమరావతిలో మార్చి 14న శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహిస్తున్నామని టిటిడి ఇఒ జె శ్యామలరావు తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఇఒ వి వీరబ్రహ్మంలతో కలసి మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ అమరావతి సమీపంలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీవేంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో వైభవంగా శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా శ్రీనివాస కల్యాణాన్ని చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు గడువులోపు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో అవసరమైన భద్రత, క్యూలైన్లు, కల్యాణం రోజున సందర్శకులు వీక్షించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అమరావతి పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు వీలుగా సంబంధిత జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కళా బృందాలు, ఆకట్టుకునేలా విద్యుత్తు, పుష్పాలంకరణలు, అన్నప్రసాదాలు పంపిణీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఇ సత్యనారాయణ పాల్గొన్నారు.

## 'ఉక్కు' పరిరక్షణకు ఐక్య పోరాటాలు

- సిఎఫ్‌టియుఐ

**ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)**

స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకునేందుకు ఐక్య పోరాటాలు నిర్వహించనున్నట్టు సిఎఫ్‌టియుఐ నాయకులు దాసరి సురేష్‌బాబు, శ్రీనివాస్ తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1475వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సిఎఫ్‌టియుఐ కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. కేంద్రం, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం అనుసరిస్తోన్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాలతో ఎదుర్కొంటామన్నారు. ప్లాంట్‌లో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఐదు నెలలుగా పూర్తి స్థాయిలో జీతాలు లేవని తెలిపారు. ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న వారిని ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా మోడీ సర్కారుపై రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఒత్తిడి పెంచాలన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు భారీ బందోబస్తు

- వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీతో పర్యవేక్షణ
- మూడు ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. తూర్పు,-పశ్చిమ గోదావరి, కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఈనెల 27న పోలింగ్ జరగనున్న సంగతి తెలిసింది. గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు సంబంధించి 939 పోలింగ్ స్టేషన్లు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి 123 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ ప్రక్రియను ఎన్నికల కమిషన్ వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీతో పర్యవేక్షించనుంది. బందోబస్తు కోసం 8,515మంది సిబ్బందిని ఉపయోగిస్తున్నారు.

ఇందులో 15మంది ఎస్‌పి/అడిషనల్ ఎస్‌పిలు, 70మంది డిఎస్‌పిలు, 235మంది సిఐలు, 607మంది ఎస్‌ఐలు, ఎఎస్‌ఐ/హెడ్ కానిస్టేబుల్స్ 1,501 మంది, 3,757మంది కానిస్టేబుల్స్, మహిళా పోలీసులు 348మందిఉన్నారు. ఆర్మ్‌డ్ సిబ్బంది విషయానికి వస్తే ఎఆర్‌ఎస్‌ఐలు 141మంది, హెడ్ కానిస్టేబుల్స్169మంది, కానిస్టేబుల్స్ 864మంది, హోమ్‌గార్డులు 673మంది,మహిళా హోమ్‌గార్డులు 45మంది మూడు టీమ్‌లుగా బందోబస్తు నిర్వహించనున్నారు. పోలింగ్ నిర్వహణకోసం తూర్పు, పశ్చిమ గోదావరి నియోజకవర్గానికి పోలింగ్ సిబ్బందిగా 2,714 మంది, కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి 2,834మంది శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ కోసం 739మందిని ని వినియోగిస్తున్నారు.

**కౌంటింగ్ కేంద్రాలివే:**

ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మార్చి 3న జరుగనుంది. ఇందుకు సంబంధించి మూడు ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ల నియోజకవర్గానికి సంబంధించి ఏలూరు జిల్లా పెదపాడు మండలం సిఆర్‌ఆర్‌జింజనీరింగ్ కాలేజీలోనూ, కృష్ణ,గుంటూరు నియోజకవర్గాల కౌంటింగ్ గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ, శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్టణం ఉపాధ్యాయ నియోజకవర్గానికి విశాఖలోని ఆంధ్ర యూనివర్శిటీలో కౌంటింగ్ నిర్వహించనున్నారు.

**కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ :**

ఈనెల 27న ఎన్నికల పోలింగ్, మార్చి 3న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు సిఇఒ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయనున్నారు.

### లక్ష్మణరావు ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు

**విచారణ జరుగుతోందన్న గుంటూరు కలెక్టర్**

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు చేసిన ఫిర్యాదుపై విచారణ జరుగుతోందని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మణరావుపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఫిర్యాదు అందిందని, విచారణ నిమిత్తం ఫిర్యాదును ఎస్‌పికి పంపామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఇతరుల నుంచి ఎటువంటి ఫిర్యాదులూ అందలేదని చెప్పారు. లక్ష్మణరావు ఫిర్యాదును పరిశీలించిన ఎస్‌పి సతీష్‌కుమార్ కేసు నమోదు చేయాలని అరండల్‌పేట పోలీసులను ఆదేశించారు. లక్ష్మణరావుపై సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టి తప్పుడు ప్రచారం చేశారన్న అభియోగాలపై కె.సత్యనారాయణ, పిల్లి కోటి, జట్టి రేణుకపై కేసు నమోదు చేశారు.

ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి

## మంచి రోజులొస్తాయి అధైర్యపడకండి

- ప్రజాదర్బార్‌లో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

**ప్రజాశక్తి-పులివెందుల టౌన్ (వైఎస్ఆర్ జిల్లా)**

మంచి రోజులు వస్తాయని, ఎవరూ అధైర్య పడకుండా ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వైఎస్ఆర్ జిల్లా పులివెందులకు హెలిక్యాప్టర్‌లో ఆయన చేరుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను జగన్ తెలుసుకొని వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామని, ప్రభుత్వం వినకపోతే పోరాటాలు చేసే దానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. టిడిపి కూటమి నాయకుల దాడులకు ఎవరూ భయపడవద్దని, ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని నేతలకు సూచించారు. నియోజకవర్గంలోని తాండాలలో నిర్వహిస్తున్న సుగాలి మహిళలు జగన్‌ను కలిసి హోలీ సంబరాలలో భాగంగా కోలాటాలు చేశారు. మరోవైపు జగన్ రాక సందర్భంగా పులివెందులలో ఆయనను కలిసేందకు అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఇటీవల కొత్తగా పార్టీ పదవులు పొందినవారు అధినేతను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు భాకరాపురంలోని హెలిప్యాడ్ వద్ద జగన్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప ఎంపి అవినాష్‌రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్యేలు దాసరి సుధా, అమర్నాథ్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి స్వాగతం పలికారు.

## లక్ష్మణరావు మద్దతుదారులకు బెదిరింపులు

- కలెక్టర్, ఎస్‌పికి సిఐటియు నేతల ఫిర్యాదు

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

బాపట్ల జిల్లా పరిధిలోని వేమూరు నియోజకవర్గంలోని చుండూరు, అమృతలూరు, వేమూరు మండలాలు, రేపల్లె నియోజకవర్గంలోని నిజాంపట్నం, చెరుకుపల్లి, బాపట్ల నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెం మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలు జరిగే అవకాశం ఉందని, అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్‌పి తుషార్‌డూడిలను సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, సిఐటియు నాయకులు సిహెచ్ మజుందార్, ఎం. వసంతరావు మంగళవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మండలాల్లో టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మద్దతుదారులు పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు మద్దతుదారులను బెదిరింపులకు గురిచేస్తున్నారని చెప్పారు. పిడిఎఫ్ అభ్యర్థి తరపున పోలింగ్ ఏజెంట్లుగా ఎవరూ ఉండకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారం అండగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, నగదు పంపిణీ కోసం రంగం సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. పోలింగ్ సజావుగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉమ్మడి పిజి ప్రవేశ పరీక్ష రద్దు చేయాలి

**మహిళా వర్సిటీలో విద్యార్థి సంఘాల ఆందోళన**

**ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి)**

ఉమ్మడి ఎపి పిజి సెట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మహిళా యూనివర్సిటీ ప్రధాన ద్వారం ఎదుట మంగళవారం విద్యార్థులు కదం తొక్కారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 2021కు ముందు పిజి సెట్ నిర్వహణ ఏ యూనివర్సిటీకి ఆయా వర్సిటీలు ప్రవేశ పరీక్షలు నిర్వహించేవన్నారు. జాతీయ నూతన విద్యా విధానం అమల్లో భాగంగా కామన్ పిజి ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ప్రారంభించారన్నారు. ఈ కారణంగా 2021 నుంచి 2024 వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వ విద్యాలయాల్లో 30-60 శాతం అడ్మిషన్ల సంఖ్య తగ్గిపోయిందని, విద్యార్థులు లేక తరగతి గదులన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయన్నారు. ఉమ్మడి పిజి సెట్ రద్దు చేస్తామని 2024 ఎన్నికల హామీల్లో భాగంగా నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీనే అమలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేయాలని చూస్తే దశలవారీగా ఉద్యమిస్తామని తెలిపారు. అవసరమైతే రాష్ట్ర అసెంబ్లీ ఎదుట ధర్నా చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, ఎఐఎస్ఎ, జిఎన్ఎస్, ఎన్ ఎల్ఎస్ఎ, బిసిఎస్‌యు, జిజెఎస్ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ విషయమై మహిళా వర్సిటీ విసి ఉమ స్పందిస్తూ.. ఉమ్మడి ప్రవేశ పరీక్ష రద్దు చేసి, ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ నిర్వహించేలా చూడాలని ఉన్నత విద్యాశాఖ మండలికి, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపామని విద్యార్థిసంఘాల నేతలకు ఆమె తెలిపారు.

యూనివర్సిటీ ప్రధాన ద్వారం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

## మిర్చి క్వింటాకు రూ.20 వేలు

- ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పంటను క్వింటాకు రూ.20 వేలు చెల్లించి, ప్రభుత్వ సంస్థలతో కొనుగోలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్వింటాకు రూ.11,780 కంటే ధర తగ్గితే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కొరడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. గత ఏడాది ధరలతో పోలిస్తే రైతులు చాలా ఎక్కువగా నష్టపోతున్నారని తెలిపారు. కనీసం గత ఏడాది ధరైనా వచ్చేటట్లుగా చూడాలని కోరారు. కానీ కేంద్రం 25 శాతం పంట మాత్రమే క్వింటాకు రూ.11,780 వర్తిస్తుందని, నెల రోజులు మాత్రమే ఈ పథకం అమలులో ఉంటుందని, వర్కింగ్ క్యాపిటల్ మొత్తం రాష్ట్రమే భరించాలనే నిబంధనలు పెట్టడం ఏ మాత్రం సరికాదన్నారు. రాష్ట్రంలో పండించిన మిర్చిని గత ఏడాది ధరతో పోలిస్తే ఒక్క రూపాయి తక్కువ కాకుండా కొనుగోలు చేయాలని, పెరిగిన ఉత్పత్తి ఖర్చుల రీత్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతులకు తోడ్పాటునందించాలని సంఘం డిమాండ్ చేసింది.

# పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

- రౌండ్‌టేబుల్‌లో దళిత, గిరిజన, శ్రామిక సంఘాల పిలుపు

**ప్రజాశక్తి- విజయవాడ అర్బన్**

ఈ నెల 27న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో నీతి, నిజాయితీకి కట్టుబడి పని చేసే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని దళిత, గిరిజన, శ్రామిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు, ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజక వర్గ అభ్యర్థి కె.విజయగౌరిలకు మద్దతు తెలపాలని కోరారు. 2007లో శాసనమండలిని పునరుద్ధరిం చిన తర్వాత ఇప్పటివరకు పిడిఎఫ్ తరపున 14 మంది గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలుగా గెలుపొందారని, గత 18 ఏళ్లుగా రాజ్యాంగ లక్ష్యాలకు, ఆశయాలకు కట్టుబడి పని చేశారని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాది అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్‌లో డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, బహుజన నాయకులు కొలనకొండ శివాజీ, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామి, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి క్రాంతికుమార్, జైభీమ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా వెంకటేశ్వర్లు, దళిత జాగృతిసేన రాష్ట్ర అధ్యక్షులు కె గణేష్ బాబు, దళిత నాయకులు బాలు, కోటేశ్వరరావు, కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు తన పదవీ కాలంలో నిజాయితీతో, సమాజం పట్ల నిబద్ధతతో పని చేశారని వివరించారు. దళితులకు, గిరిజనులకు రావాల్సిన నిధుల గురించి శాసనమండలిలో ప్రస్తావించారని తెలిపారు. శాసనమండలిలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, నిరుద్యోగులు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, వైద్య, ఆరోగ్య ఉద్యోగులు, సమగ్రశిక్ష ఉద్యోగులు, కౌలు రైతులు, గురుకులాల సిబ్బంది తదితరుల సమస్యలను మండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. వివిధ ప్రజాసమస్యలపై నిర్వహించిన పోరాటాలకు మద్దతు ఇచ్చారని తెలిపారు.

రౌండ్‌టేబుల్‌లో దళిత, గిరిజన, శ్రామిక సంఘాల నేతలు

## విద్యుత్ పరిశ్రమ బలోపేతమే లక్ష్యం

- ఎలిక్రామ 2025లో మంత్రి పియూష్ గోయల్

**న్యూఢిల్లీ :** విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ఒక అంతర్జాతీయ ప్రదర్శన వేదికను రూపొందించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఎలిక్రామ 2025లో మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ పెట్టుబడిదారులను, వ్యాపారాలను ఆకర్షించేలా ప్రస్తుతం ఉన్న ప్రదర్శనలను ఒక పెద్ద స్థాయి ఈవెంట్‌గా విలీనం చేయాలని మంత్రి సూచించారు.

## సరికొత్తగా సామ్‌సంగ్ సర్వీసు సెంటర్లు

**గూర్‌గావ్ :** ప్రీమియం డిజైన్, అద్భుతమైన కస్టమర్ సర్వీస్‌తో స్మార్ట్‌ఫోన్ సర్వీస్ సెంటర్లను సమూలంగా మారుస్తున్న సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ తెలిపింది. సౌకర్యవంతమైన లాంజ్, స్టైల్ సీటింగ్, వైర్‌లెస్ ఛార్జింగ్, ఉత్పత్తి మద్దతు కోసం ప్రత్యేక కియోస్క్‌లను ఏర్పాటు చేస్తోన్నట్లు పేర్కొంది. లైన్ల రద్దీని నియంత్రించేందుకు 3,000కు పైగా సర్వీస్ టచ్ పాయింట్లతో, కొత్త సర్వీస్ సెంటర్ ఫీచర్లు ప్రధాన నగరాల్లో దశలవారీగా అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించింది.

**Avaliable**

**Draft Political Resolution for 24th Congress**

(Adopted at the Central Committee Meeting held on January 17-19, 2025 at Koklata)

Pages : 64

Rs.25/-




ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

# శ్రీశైల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- భారీగా తరలివస్తున్న యాత్రికులు

**ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్**

శ్రీశైలానికి తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర , తదితర ప్రాంతాల నుంచి యాత్రికులు తరలివస్తున్నారు. బుధవారం నిర్వహించే మల్లికార్జున, భ్రమరాంబ కల్యాణం, పాగాలంకరణకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. సోమవారం రాత్రి శ్రీశైలం వచ్చిన రాష్ట్ర గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం స్వామివారిని ఆయన దర్శించుకున్నారు. 11:35 గంటలకు తిరిగి ఆయన విజయవాడకు చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ దంపతులకు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ఎండి ఫరూక్, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ రాష్ట్ర గవర్నర్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు..

**బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్ల పరిశీలన**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను నంద్యాల జిల్లా ఇన్‌ఛార్జి ఎస్‌పి విక్రాంత్ పాటిల్‌తో కలిసి కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ పరిశీలించారు. క్యూలైన్లు, గుడి పరిసరాలు, సిసి కెమెరాల కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. బ్రహ్మోత్సవాల్లో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.




**గజవాహన సేవలో కైలాస వాసులు**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి గజవాహనంపై స్వామి అమ్మవార్లను ఊరేగించారు. ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో గజవాహనంపై ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటుల వేషాలు, కేరళ చండీ మేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ దేశ్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్ర డోలు కుణిత, జాంజ్ పథక్, (కర్ణాటక డోలు) డమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోయి, డోలు విన్యాసం, చెంచు గిరిజన తదితర కళారూపాలు ఆకట్టుకున్నాయి.

**Chola** Enter a better life

**చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీసు : చోలా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్స్) మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") యొక్క నిబంధనల క్రింద**

దిగువసంతకందారు చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేసూ, నిబంధన 3తో చదివిన సెక్షన్ కింద డిమాండ్ నోటీసు(ల) జారీ చేయబడింది. చట్టంలోని 13 (2) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు (ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)ని పిలవడం జరిగింది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు (ల) సేవలను తప్పించుకుంటున్నారని/ నివారిస్తున్నారని దిగువసంతకందారు వారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

| క్ర.సం. | | రుణం మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు బాకీపడిన మొత్తం | సెక్యూర్డ్ అసెట్ / ఆస్తి వివరాలు |
|---|---|---|---|---|
| 1 | రుణ భాతా నెం. HL05KDP000030076<br>1) శ్రీ/శ్రీమతి.నాదెండ్ల మహమ్మద్ రఫి,<br>2. శ్రీ/శ్రీమతి.నూరుళ్ల నాదెళ్ల, 3. శ్రీ/శ్రీమతి. మాబున్ని నాదెళ్ల<br>అందరి నివాసం : డో.నం.10/260, రవీంద్ర నగర్, కడప, మస్జిద్ వద్ద, కడప, ఆంధ్రప్రదేశ్-516 003. ఇక్కడ కూడా : ఎస్‌వై.నం.528, నబీ కోట, కడప, గుల్‌ఖాన్ మస్జిద్ వద్ద, కడప-516 002, ఆంధ్రప్రదేశ్. | ₹ 21,00,000/- | 18.02.2025<br>రూ.23,98,085/-<br>(ఇరవై మూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)<br>17.02.2025 నాటికి | కడప జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నాబి కోట పాత కొట్టం ఇల్లు, చిమ్మునియపేట గ్రామం యొక్క ఎస్‌వై.నం.528, డో.నం.7/92, వార్డు నం.8, కార్పొరేషన్ కేటాయించిన వార్డు నం.51 వద్ద ఉన్న విస్తీర్ణం 136.47 చ.గ.లు. **సరిహద్దులు : తూర్పు :** రోడ్డు, పడమర : మునీర్ ఆస్తి, ఉత్తరం : మస్జిద్‌కు దారితీసే బహిరంగ రాస్తా, దక్షిణం : మునీర్ కొరకు మార్గంగా విడువబడిన 6 అ.లు. రోడ్డు మరియు ఆ తర్వాత సయ్యద్ మ